క్లుప్తంగా

శ్రీశైలం మల్లన్న సేవలో మంత్రి ఉషశ్రీ చరణ్



కుటుంబ సభ్యులతో శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఉషశ్రీ చరణ్

కళ్యాణదుర్గం: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లన్నను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ బుధవారం దర్శించుకున్నారు. శ్రీశైలంలో జరుగుతున్న భ్రమరాంబికా దేవి వార్షిక కుంభోత్సవంలో పాల్గొని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం పట్టుశాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం: పట్టణ సమీపంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన అభిలాష్ తన ద్విచక్ర వాహనంలో కంబదూరు బైపాస్ నుంచి ఇంటికి వెళ్తుండగా వెనుకవైపు నుంచి బొలెరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన అభిలాష్‌ను కుటుంబ సభ్యులు హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. అదే విధంగా ఒంటిమిద్ది గ్రామానికి చెందిన నీలప్ప తన వ్యవసాయ పొలంలో వేరుశనగ పొలం నుంచి కూలీలను బైకులో ఎక్కించుకుని ఇంటి వైపు వస్తుండగా.. అనంతపురం వైపు నుండి వచ్చిన కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో కూర్చున్న శివగంగమ్మ కాలు విరిగింది. కుటుంబ సభ్యులు ఆమెను అనంతపురం తరలించారు. ఆయా సంఘటనలపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం



భూమిపూజ చేస్తున్న విప్ కాపు, ఎంపీ రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ


బొమ్మనహాళ్: అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ అన్నారు. బుధవారం మండలంలోని సింగానహళ్లి నుంచి కణేకల్లు మండలం బెణికల్లు క్రాస్ వరకు రూ.95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 98 శాతం హామీలను నెరవేర్చారన్నారు. మేనిఫెస్టో అంటే పవిత్ర గ్రంథం లాంటిదని నిరూపించిన మహానాయకుడన్నారు. ప్రజా సమస్యల గురించి పట్టించుకోని చంద్రబాబు అతడి అనుచరుణం విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జయరామ్‌రెడి, సత్యన్న, తిప్పేస్వామి, దేవన్న, ఆంజినేయులు, కర్రిబసప్ప, మల్లి, భద్రప్పశెట్టి , రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి: అభయ ఫౌండేషన్ ఎస్‌కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణకు ఈనెల 20వ తేదీ లోపు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని ట్రస్ట్ నిర్వాహకుడు లెనిన్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 18–36 మధ్య వయస్సు ఉండి, పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారు శిక్షణకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 9701043369, 6304659980 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకట్ నాయుడు

బ్రహ్మసముద్రం: ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ వెంకట నాయుడు, ఏపీఓ అప్పాస్వామి నాయుడు సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధి పనులపై కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో పని అడిగిన ప్రతి కూలికీ పనులు కల్పించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ నందకిశోర్, ఈసీ జయప్రకాష్ , టీఏలు లావణ్య, అవినాష్, పందరీష్ , మంజునాథ, వన్నూర స్వామి పాల్గొన్నారు.

పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో విప్ కాపు, మాజీ ఎమ్మెల్యే విశ్వ





కణేకల్లు: పథకాలను వివరిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి, ఉరవకొండ రూరల్: పథకాల కరపత్రాలు అందజేస్తున్న ఎంపీ రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వ

కణేకల్లు: 'అమ్మఒడి' వైఎస్సార్ పింఛన్ కానుక, ఆసరా, చేయూత, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న చేదోడు... మీ జీవితాల్లో సంతోషంతో వెలుగులు నింపే మరెన్నో పథకాలు మీ గడప వద్దకే రావాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో బుధవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. సర్పంచ్ వన్నప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్, మనప్పాచారి, లోకేష్‌గౌడ్‌తో కలిసి విప్ కాపు ప్రతి గడపకూ వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంటి వద్దకు వచ్చి పథకాలను అందించలేదన్నారు. అర్హతే ప్రామాణికంగా తీసుకొన్న సీఎం జగన్ ఏ ఒక్కరి సిఫార్సు లేకుండా పథకాలను అందిస్తున్నారన్నారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల గడపకే పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. గత టీడీపీ పాలనలో పింఛన్ కావాలన్నా లంచం, ఇంటి పట్టా కావాలన్న లంచం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.

మోసగాళ్లను నమ్మొద్దు..

2014 ఎన్నికల్లో అధికారం కోసం హామీలిచ్చి, వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చని మోసగాడు చంద్రబాబు అన్నారు. పంట రుణాలు, బంగారు రుణాల మాఫీ, డ్వాక్రా అక్కాచెల్లెమ్మల రుణాల మాఫీ, 2 రూపాలకే 20 లీటర్ల తాగునీరు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగాలు లేనోళ్లకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు కంప్యూటర్లు, అక్కాచెల్లెమ్మలకు సెల్ ఫోన్‌లంటూ మొత్తం 600 హామీలిచ్చి అందరనీ మోసం చేశాడన్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మోసగాళ్లు మళ్లీ ముందుకొస్తారన్నారు. వారి మాయమాటలను నమ్మొద్దని సూచించారు.

కాలువలు దాటేందుకు పైపులు వేస్తాం..

బీసీ కాలనీలో పంట కాలువ దాటి ఇళ్లకెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సివస్తోందని స్థానికులు విప్ కాపు దృష్టికి తెచ్చారు. కాలువలో పైపులు వేసి దారి ఏర్పాటు చేయాలని విన్నవించారు. స్పందించిన విప్ కాపు.. కాలనీలో అవసరమైన 6 పెద్దపైపులను తెప్పించాలని అధికారులను ఆదేశించారు. పైపులు రాగానే కాలువలో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు మల్లికార్జున గౌడ్, మహబూబ్ బాషా, బోయ వన్నూరుస్వామి, సర్మస్, జెడ్పీటీసీ డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు తిమ్మప్పచౌదరి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, యంద్రకాయల వన్నూరప్ప, కురుబ తేజ, బోయ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం

ఉరవకొండ రూరల్: మండలంలోని మోపిడి గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి, బుక్‌లెట్లను అందజేశారు. ప్రజలు పలు సమస్యలను విన్నవించడంతో.. సంబంధిత అధికారులతో మాట్లాడి, పరిష్కరించారు. అనంతరం ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి విలేకరులతో మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు పథకాలు అందలేదన్నారు. జన్మభూమి కమిటీలు అడ్డంగా దోచుకున్నాయని తెలిపారు. ప్రజల ఇళ్ల ముందుకు వచ్చి నైతికంగా ఓటు అడిగే అధికారం వారికి లేదన్నారు. అయితే సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు నేరుగా అందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం మోపిడి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని సర్పంచ్ సిద్ధార్థ, ఎంపీటీసీ సుధతో కలిసి ప్రారంభించారు. గ్రామ సచివాలయాలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో వివిధ శాఖలకు సంబంధించిన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను వివిధ రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చందాచంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పార్వతమ్మ, సచివాలయాల కన్వీనర్ తేజోనాథ్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు, మాజీ మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ సుంకన్న, మాజీ ఎంపీటీసీ భారతి, నాయకులు రామకృష్ణ, ప్రసాద్, లాలెప్ప, పెద్దన్న, ఆంజేయులు పాల్గొన్నారు.

'జల్‌జీవన్ మిషన్'తో ఇంటింటికీ తాగునీరు



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న

బెళుగుప్ప: జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయిల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, జెడ్పీటీసీ సభ్యురాలు మమత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయం సమీపంలోని నూతన కాలనీలో కొనసాగుతున్న జల్‌జీవన్ మిషన్ పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. జల్‌జీవన్ మిషన్ కింద బెళుగుప్పకు రూ.20 లక్షలు, కాలువపల్లికి రూ.22 లక్షలు, దుద్దేకుంటకు రూ.23 లక్షలు, బూదిగుమ్మకు రూ.5.09 లక్షలు, బెళుగుప్ప తండాకు రూ.11 లక్షలు, అంకంపల్లికి రూ.11 లక్షలు, బూదివర్తికి రూ.11 లక్షలు, నక్కలపల్లికి రూ.12 లక్షలు, నరసాపురం రూ.12 లక్షలు, గుండ్లపల్లి రూ.16 లక్షలు, బ్రాహ్మణపల్లి తండాకు రూ.16 లక్షలు, శ్రీరంగాపురానికి రూ.16 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్, మండల నాయకులు త్రిలోక్‌రెడ్డి, గ్రామ కన్వీనర్ కరుణాకర్, ఎఫ్ఏ మహేష్, తిప్పేస్వామి పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం



కళ్యాణదుర్గం: గొల్ల బీసీ కాలనీలో కరపత్రాలు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్

కళ్యాణదుర్గం: సుస్థిరపాలన ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొల్ల గ్రామంలోని బీసీ కాలనీలో స్థానిక సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన మంత్రి.. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సర్వోత్తమ కుమార్, సూరప్ప, నాగేంద్ర, పాన్నేబిలేష్, అబ్దుల్ రెహమాన్, మోహన్ రెడ్డి, రామలింగప్ప, శ్రీనివాసులు, పోతేస్, బ్రహ్మయ్య, గోవిందప్ప, కొండారెడ్డి, తిమ్మారెడ్డి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్లు అబ్రహాం, సుధాకర్ రెడ్డి, నాయకులు రామాంజినేయులు పాల్గొన్నారు.

కుందుర్పి: జంబుగుంపల, ఎనుములదొడ్డి, బెస్తరపల్లి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, సచివాలయ మండల కన్వీనర్ రాము, వైస్ ఎంపీపీ బీజప్ప, సర్పంచులు గంగాధర, మమత, మహదేవమ్మ మాజీ జెడ్పీటీసీ ఈరన్న ఎంపీటీసీ సభ్యులు ఓనాథ్, నాయకులు కలిగొలిమి నాగరాజు, బొమ్మలింగ, తిప్పేస్వామి, హనుమంతరాయుడు, నాగభూషణ పాల్గొన్నారు.

శెట్టూరు: శెట్టూరు, తిప్పనపల్లి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జోరుగా సాగింది. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, పోస్ట్ రామకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, గోపి, మహేష్, తిప్పనపల్లి సర్పంచ్ గంగన్న, మల్లికార్జున, సిద్దప్ప, చిదానంద పాల్గొన్నారు.



కుందుర్పి: కెంచంపల్లిలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం, అచ్చంపల్లి, కంబదూరు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, కన్వీనర్ బాలరాజు యాదవ్, సర్పంచ్ సంధ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్, వడ్డే చంద్ర, లోకనాథ్, ధనరాజ్, చిరంజీవి, డీలర్ మహేష్, ఈశ్వర్, ఎంపీటీసీ మల్లేష్, సచివాలయ కన్వీనర్లు రామస్వామి, కిరణ్, నాగరాజు, షఫీ, మాధవయ్య పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: 74 ఉడేగోళంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, సర్పంచ్ దురుగమ్మ, ఎంపీటీసీ లక్ష్మి, బసవరాజు, ఉలుగప్ప, గోవిందప్ప పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం: పట్టణంలో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగే జయంతి వేడుకలకు మంత్రి ఉషశ్రీచరణ్ హాజరవుతారన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

ఉరవకొండ(కూడేరు): కూడేరు మండలం పి.నారాయణపురంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి బుధవారం ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు హరిష్ భూమిపూజ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో లో ఓల్టేజీ సమస్య ఉండటంతో ఈ విషయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వ చొరవతో ప్రభుత్వం సి.నారాయణపురం గ్రామానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసిందన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే కడదరకుంట, జయపురం, నారాయణపురం, చోళసముద్రం, కరుట్లపల్లి, తిమ్మాపురం గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. కార్యక్రమంలో కన్‌స్ట్రక్షన్ ఏడీ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ ఏడీ శ్రీనివాస్‌రెడ్డి, ఆపరేషన్ ఏడీ గౌస్, సర్పంచ్ హనమంతరెడ్డి, ఓబుళమ్మ, నాయకులు నాగిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, శంకరయ్య, మాజీ ఎంపీటీసీ రామాంజినేయులు, ఎర్రిస్వామిరెడ్డి పాల్గొన్నారు.

జూదం ఆడితే ఉపేక్షించం

కుందుర్పి: పేకాట, జూదాలు నిర్వహిస్తే నిందితులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కృష్ణమూర్తి హెచ్చరించారు. బుధవారం మలయనూరు, ఎనుములదొడ్డి, జంబుగుంపల తదితర పంచాయతీల్లోని పేకాట స్థావరాలపై దాడి చేశారు. ఎనుములదొడ్డిలో పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే మలయనూరు, జంబుగుంపల, నిజవళ్లి పంచాయతీల్లో పేకాట ఆడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేంది లేదన్నారు.

ఘనంగా ఊరు దేవర

రాయదుర్గం రూరల్: మండలంలోని కెంచానపల్లిలో మారెమ్మ, పోలేరమ్మ ఊరుదేవర జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజామున ఆలయం ముందు దున్నపోతును బలి ఇచ్చారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీ తలారి రంగయ్య, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, ఏపీ హౌసింగ్ స్టేట్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు పూజలు చేయించారు. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురిసి, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయ భారతి, బోర్ వెల్ నాగిరెడ్డి, గ్రామ పెద్దలు ఆంజనేయులు, సూర్యప్రకాష్, బుజ్జి, మురారి , గాజుల వెంకటేశులు, గొల్ల శివప్ప తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మృతదేహానికి నివాళులర్పిస్తున్న పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న

ఉరవకొండ: బీసీ సెల్ జిల్లా కార్యదర్శి, పార్టీ చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరవకొండకు చెందిన కరూర్ వెంకటేష్ కుమార్తె కీర్తి (20) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. అనంతరం కీర్తి అంత్యక్రియల్లో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న పాల్గొన్నారు.

ముగిసిన సవారమ్మ ఉత్సవాలు

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రం గ్రామంలో సవారమ్మ ఉత్సవాలు ముగిశాయి. ఉదయం వేప చీరలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయం ముందు జంతువును బలి ఇచ్చారు. ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ రంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి పాల్గొని పూజలు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మంజునాథ, నాయకులు శ్రీపతి, గంధవీడి తిప్పేస్వామి, పూసల రుద్రప్ప, పూసల తిప్పేస్వామి, హంపన్న, మల్లేశ్, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పప్పూ.. అధికారంలోకి వస్తే ఏం చేస్తావో చెప్పు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న విప్ కాపు, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎంపీ తలారి రంగయ్య


- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: లోకేష్.. అధికారంలో వస్తే పేద ప్రజలు, రైతులకు ఏం చేస్తావో చెప్పు! ఏ లక్ష్యం లేని నీవు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేను తిట్టడమే పనిగా పెట్టుకోవడం చూసి జనం నవ్వుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. లోకల్ ఎమ్మెల్యేలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బుధవారం మండలంలోని బ్రహ్మసముద్రంలో నూతన సచివాలయ భవనాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీ తలారి రంగయ్యలతో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటైన సభలో విప్ కాపు మాట్లాడారు. యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న పప్పు అధికారంలో వస్తే ఏం చేస్తాడో చెప్పకుండా ఎమ్మెల్యేను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో మౌనంగా ఉన్నాడన్నారు. ఇలాగే ఉంటే నీకు మర్యాదగా ఉంటుందన్నారు.

కాలవా.. సవాల్‌కు సిద్ధమా?

టీడీపీ ఐదేళ్ల పాలనలో మీరేం చేశారో? నాలుగేళ్ల తమ ప్రభుత్వ పాలనలో మేమేమీ చేశామో తేల్చుకుందామని విప్ అన్నారు. బ్రహ్మసముద్రంలో గురువారం సాయంత్రం 4 గంటలకు 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం చేస్తున్నాం. నీకు దమ్ము, ధైర్యముంటే ఇక్కడికి రా! అంటూ కాలవకు సవాల్ విసిరారు. ఇంటింటికీ వెళ్తాం.. నువ్వేం చేశావో ఫస్ట్ చెప్పు.. ఆ తర్వాత మేము ఏం చేశామో చెబుతామన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, చేదోడు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, రైతుభరోసా, వైఎస్సార్ పింఛన్ కానుక ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూర్చామో క్లారిటీగా వివరిస్తామన్నారు. నీవు చాలెంజ్ విసిరిన ప్రతి సారీ నేను ఒకే అంటుంటే ఏదోకటి చెప్పి తప్పించుకొంటావా? అంటూ మండిపడ్డాడు. జెడ్పీ చైర్‌పర్సన్, ఎంపీ మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా ఆదుకుంటుంటే చంద్రబాబు జగన్‌పై దుష్ప్రచారం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో పట్టిన గతే 2024లో పడుతుందన్నారు. మాకు జగనన్నతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ప్రజలు గట్టిగా నమ్ముతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డి.పద్మావతి, రాయదుర్గం మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజ నాయక్, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాటిల్ నాగిరెడ్డి, సర్పంచు కురుబ వన్నప్ప, మాజీ సర్పంచు లోకేష్‌గౌడ్, స్థానిక నాయకులు సురేష్‌రెడ్డి, మనప్పాచారి, క్రిష్టారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కురుబ కిశోర్, తేజ, ఆలూరు చిక్కణ్ణ, టీ.కేశవరెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

300 మందికి రంజాన్ తోఫా పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ మారుతీప్రసాద్, తదితరులు

రాయదుర్గంటౌన్: పేద, ధనిక అనే తేడా లేకుండా ఆకలి విలువ తెలియజేసి సత్ప్రవర్తనతో మెలిగేలా చేసే పవిత్ర మాసం రంజాన్ అని తహ సీల్దార్ మారుతిప్రసాద్, సీఐ యుగంధర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని మక్కా మసీదు వద్ద దాతల సహాయంతో మక్కా మసీదు యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 300 మంది ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం సోదరభావాన్ని, సమానత్వాన్ని సూచిస్తుందన్నారు. మసీదు ముతవల్లీ ఖలీల్‌సాబ్, ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, మౌలానా ఏజాజ్‌ముస్తఫా, రిటైర్డ్ టీచర్ అబ్దుల్ బారీ, లెక్చరర్ అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి ధనవంతుడు తన ధనం నుంచి నిర్ణీత డబ్బును పేదల ఆకలి తీర్చేందుకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలి బాషా, మసీదు కార్యదర్శి యూనస్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్, మక్కా మసీదు యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రఫీక్, గౌరవ సలహాదారుడు కొలిమి సలాం, యువ సేవకులు దాదు, ఫారూక్, షమీర్, సొహెల్, మాస్టర్ దాదు, జుబేర్, నౌషద్, రౌఫ్, అశ్వాక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు

రాయదుర్గం: ఎండలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌యార్డుకు వచ్చే రైతులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు చైర్మన్ భోజరాజ్ నాయక్, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో కార్యదర్శి సునీతతో కలసి మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు.

హుండీ కానుకల లెక్కింపు

ఉరవకొండ(కూడేరు): కూడేరు జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శాశ్వత, తాత్కాలిక హుండీ కానుకలను బుధవారం లెక్కించారు. మొత్తం రూ.1,35,727 ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఈఓ బి.బాబు, అర్చకులు మహేష్ స్వామి, గ్రామ పెద్దలు కిష్టప్ప, సంగప్ప, ప్రవీణ్‌స్వామి, బాబు, సంగప్ప పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

వజ్రకరూరు: మహనీయుల జయంత్యుత్సవాలను పురస్కరించుకుని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 50 మంది రక్తదానం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సామాజిక సేవా కార్యకర్త బెంజ్‌మెన్, సర్పంచ్ మోనాలిసా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ తదితరులను రాష్ట్రస్థాయి మహనీయుల సేవా పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌టీఓ రాజబాబు, తహసీల్దార్ అనిల్‌కుమార్, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, పారిశ్రామికవేత్త ఆనంద్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి, వైద్యాధికారిణి తేజశ్వి, ఎంఈఓ ఎర్రిస్వామి, మండల కార్యదర్శి రాజు, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మండల సర్వేయర్ ప్రసాద్, ఎంఆర్‌పీఎస్ నాయకులు సుకుమార్, రాజు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని పూలకుర్తి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దివ్య విధుల్లో అలసత్వం ప్రదర్శించడంతో పాటు అర్జీదారులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సర్పంచ్ దొణప్ప బుధవారం ఎంపీడీఓ భాస్కర్ బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాధ్యతగా విధులు నిర్వర్తించడం లేదని, అడిగితే సరైన సమాధానం కూడా చెప్పడం లేదని ఆరోపించారు. విచారించి న్యాయం చేయాలని కోరరాడు. స్పందించిన ఎంపీడీఓ.. విచారించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

యువకవికి సన్మానం

రాయదుర్గంటౌన్: తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో రాయదుర్గం పట్టణానికి చెందిన యువకవి గిద్దలూరు సాయి కిశోర్‌ను కళావేదిక నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. తాను రచించిన కవిత బాటసారి కవితాగానం చేయడంతో అక్కడ విచ్చేసిన ప్రముఖ రచయితలు, కవుల ప్రశంసించినట్లు సాయి కిశోర్ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో రెండు గుడిసెల దగ్ధం



బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న కాపు భారతి, తహసీల్దార్ మారుతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 30వ వార్డు ఈద్గా సమీపంలో మంగళవారం అర్ధరాత్రి రెండు గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదవశాత్తూ జరిగిన ఈ ఘటనలో దాదాపు 5 లక్షల దాకా ఆస్తి నష్టం వాటిల్లింది. గార్మెంట్స్ కార్మికులుగా పని చేసే నాయకుల మల్లికార్జున, లీలావతికి చెందిన గుడిసెలు పక్కపక్కనే ఉన్నాయి. ప్రమాదంలో ఇంట్లోని సరుకులు, దుస్తులు, ఇతర సామగ్రి, రెండుకుట్టు మిషన్లు, 500 జీన్స్ ప్యాంట్ల మెటీరియల్, బీరువా, ఒక టీవీ దగ్ధమయ్యాయి. ఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకునే లోపు మంటలు చెలరేగి గుడిసెలు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, తహసీల్దార్ మారుతీప్రసాద్, కౌన్సిలర్ గోవిందు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ గోరంట్ల సత్యనారాయణ, శివకుమార్ తరలివచ్చి బాధితులకు ధైర్యం చెప్పారు. కాపు భారతి బాధితులకు వంట సామగ్రి, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. తహసీల్దార్ మారుతి నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరాయుడు, ఆనంద్ పాల్గొన్నారు.